ఆంధ్రజ్యోతి

andhrajyothy.com మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 34.3, కనిష్ఠం 23.7



ఆదిలాబాద్
జిల్లా వార్తలు

5

బుధవారం 16 అక్టోబరు 2024



కాంగ్రెస్‌లో ఆధిపత్య పోరు

- జిల్లాలో నియోజకవర్గ ఇన్‌చార్జీలపై సీనియర్ నేతల నారాజ్
- బోథ్, ఖానాపూర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యేల అసంతృప్తి
- ఆదిలాబాద్‌లో పూర్తిగా సైలెంటైపోయిన సీనియర్ నేతలు
- ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడికి ఫిర్యాదు చేసిన అసమ్మతి వర్గం
- కొత్త, పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నాలు

ఆదిలాబాద్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య ఆధిపత్య పోరు కనిపిస్తోంది. పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో ప్రాధాన్యత కోసం నేతలంతా పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత పార్టీలో పరిస్థితులు మరింత తగా తలకిందులైనట్లు తెలుస్తుంది. ముఖ్య నేతల పర్యటనల్లోనే తప్ప.. ఇతర సమయాల్లో నేతలు కలుసుకునే అవకాశమే లేకుండా పోయింది. పైపైకి బాగానే కనిపిస్తున్నా.. లోలోన మాత్రం ఒకరిపై ఒకరు రగిలిపోతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా పార్టీ పదవులతో పాటు నామినెట్, అభివృద్ధి పనుల విషయంలోనూ నేతల మధ్య విభేదాలు ముదురుతున్నాయి. ఆదిలాబాద్, బోథ్, ఆసిఫాబాద్, ఖానాపూర్ నియోజకవర్గాలలో అంతటా ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అన్నిచోట్ల పార్టీ అభ్యర్థులు ఓటమి పాలైన.. ఖానాపూర్‌లో మాత్రం కాంగ్రెస్ విజయం సాధించింది. పార్టీ అధికారంలోకి రాగానే పరిస్థితులన్నీ చక్కబడతాయని అందరూ భావించినా.. ఇప్పటికీ నియోజకవర్గాల్లో దానికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులే నియోజకవర్గ ఇన్‌చార్జీలుగా కొనసాగడంపై సీనియర్ నేతల్లో కొంత అసంతృప్తి వ్యక్తమవుతోంది. అంతేకాకుండా పార్టీ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనుల్లో సీనియర్‌లకు సరైన ప్రాధాన్యతను ఇవ్వ డం లేదంటూ ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌ను జిల్లా సీనియర్ నేతలతో పాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మరి కొంత మంది సీనియర్లు కలిసి ఫిర్యాదు చేయడంపై జిల్లా కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

నేతల మధ్య కోల్డ్‌వార్

పార్టీలో సమన్వయం, సఖ్యత లేకపోవడంతో బోథ్ నియోజకవర్గంలో నేతల మధ్య విభేదాలు కనిపిస్తున్నాయి. నియోజకవర్గ ఇన్‌చార్జీలు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంపై సీనియర్ నేతలు మండిపడుతున్నారు. నిధుల కేటాయింపు, అభివృద్ధి పనుల మంజూరు విషయంలోనూ సీనియర్ నేతలను కలుపుకుని పోవడం లేదంటున్నారు. ఈ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, విజయ డెయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి వీరిద్దరు పార్టీ ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ అంటి ముట్టనట్లుగానే కనిపిస్తున్నారు. అధిష్ఠానం పెద్దలతో తరచూ టచ్‌లో ఉంటున్నా.. నియోజకవర్గంలో మాత్రం పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. పార్టీ కార్యక్రమాలు, ముఖ్య నేతల పర్యటనలకు దూరం దూరంగానే ఉంటూ వస్తున్నారు. నేతల మధ్య సఖ్యత లేకపోవడంతోనే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తుంది. అలాగే ఖానాపూర్ నియోజకవర్గంలోనూ మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ కండువా వేసుకున్నా.. పార్టీ కార్యక్రమాల్లో అసలు కనిపించకుండానే పోయారు. ఇక్కడ కూడా మాజీ ఎమ్మెల్యేకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. దీంతో నేతలంతా కలిసి పని చేస్తేనే పార్టీకి విజయ అవకాశాలు ఉంటాయి. ఇప్పటికే అధిష్ఠానం పెద్దలు హెచ్చరించిన పరిస్థితుల్లో మార్పు కనిపించక పోవడంతో పార్టీ శ్రేణులు అయోమయానికి గురవుతున్నారు.

సస్పెన్షన్‌తో అంతా సైలెంట్

ఆదిలాబాద్ నియోజకవర్గంలో కొందరు సీనియర్ నేతలపై పార్టీ అధిష్ఠానం సస్పెన్షన్ వేటు వేయడంతో అంతా సైలెంట్ అయిపోయినట్లు కనిపిస్తోంది. దీంతో నియోజకవర్గంలో పెద్దగా వర్గపోరు, నేతల మధ్య విభేదాలు కనిపించడం లేదంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేసిన గండ్రత్ సుజాత, సంజీవ్‌రెడ్డి, సాజిద్‌ఖాన్‌లు పూర్తిగా సైలెంటై పోవడంతో నియోజకవర్గంలో కంది శ్రీనివాస్‌రెడ్డిదే హవా కనిపిస్తోంది. అదేవిధంగా ఈ ముగ్గురు నేతలు సస్పెన్షన్ ఎత్తి వేయాలని పలుమార్లు అధిష్ఠానం పెద్దల వద్ద ప్రయత్నాలు చేసినా.. ప్రయోజనం లేకుండానే పోయింది. అధిష్ఠానంపై కంది ఒత్తిడి తీసుకు రావడంతో వెనుకడుగు వేసినట్లు తెలుస్తుంది. గత రెండేళ్లగా నియోజకవర్గంలో అన్నితానై పార్టీ బాధ్యతలను చేపట్టిన పూర్తిస్థాయిలో నేతల మధ్య సఖ్యత ఉన్నట్లు కనిపించడం లేదు. గడిచిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ భారీగా పుంజుకోవడంతో కంది వైపే అధిష్ఠానం పెద్దలు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. నామినెట్, పార్టీ పదవుల్లోనూ ఆయన సిఫారసు చేసిన వారి కే ప్రాధాన్యతనిస్తూ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పార్టీ లోనూ ప్రాధాన్యత కనిపిస్తోంది. కానీ ఒకరిద్దరు నేతలు కంది శ్రీనివాస్‌రెడ్డికి వ్యతిరేకంగా చక్రం తిప్పుతున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ముఖ్యం గా మావల మండలానికి చెందిన బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, మరో సీనియర్ నేత పార్టీలో పట్టు, ప్రాధాన్యత కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అలాగే త్వరలోనే కొత్త డీసీసీ అధ్యక్షుడి ప్రకటించే అవకాశం ఉంది. దీంతో నియోజకవర్గానికి చెందిన బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, బాలూరి గోవర్ధన్ రెడ్డిలు డీసీసీ కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు పార్టీలో చర్చించుకుంటున్నారు.

సమన్వయం దిశగా ప్రయత్నాలు

జిల్లా కాంగ్రెస్ నేతల మధ్య సఖ్యత లేదని పసిగట్టిన అధిష్ఠానం.. నేతల మధ్య సమన్వయం కుదుర్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తుంది. త్వరలోనే సరైన నేతను డీసీసీ అధ్యక్షుడిగా నియమించేందుకు అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే నియోజకవర్గ ఇన్‌చార్జీలు, సీనియర్ నేతల కదలికలపై పార్టీ అధిష్ఠానం ప్రత్యేకదృష్టిని సారించిందన్న ప్రచారం జరుగుతోంది. కొత్త, పాత నేతల మధ్య సమన్వయం కుదిర్చి పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు అధిష్ఠానం చర్యలు చేపట్టింది. ప్రతిపక్ష పార్టీలైనా బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలకు దీటుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు వ్యూహరచన చేస్తోంది. ముందు నుంచి పార్టీనే నమ్ముకుని పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఇచ్చేందుకు కసరత్తు చేస్తోంది. త్వరలోనే పార్టీ పదవులతో పాటు నామినెట్ పదవులను భర్తీ చేసి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసే అవకాశం కనిపిస్తోంది.



ఉట్నూర్‌లో డీఎస్పీ కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ

డీఎస్పీ, సీఐ కార్యాలయాల తనిఖీ

ఉట్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా పోలీసు అధికారి గౌస్‌ఆలం మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని డివిజనల్ పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంతో పాటు ఉట్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉట్నూర్ చేరుకున్న వెంటనే ఎస్పీకి డీఎస్పీ నాగేందర్, సీఐ గండికోట మొగిలిలు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులన్ని తనిఖీ చేసి కేసుల పూర్వపరాలు తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. గిరిజన గ్రామాలలో గంజాయి పండించి స్మగ్లింగ్ చేసే వారిని నిరోదించాలని అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగానే వ్యవహరించాలని ఆదేశించినట్లు తెలుస్తుంది.

ఘనంగా జగదాంబదేవి జాతర

నేరడిగొండ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని బుగ్గారాం(బి) గ్రామంలో మంగళవారం జగదాంబ దేవి ఆలయంలో కోలువైన జగదాంబ దేవి జాతరను ఘనంగా నిర్వహించారు. పూజారి సాయి మహరాజ్ ఆద్వర్యంలో 11రోజులుగా జగదాంబ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని 12వ రోజు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించడం జరిగిందన్నారు మంగళవారం జాతర సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని పూజారి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బోథ్ నియొజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, బోథ్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఆడే వసంత్‌రావు, జిల్లా నాయకులు రాజశేఖర్‌రెడ్డి, పోతారెడ్డి, కపిల్‌దేవ్, రూప్‌సింగ్‌లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేప్టారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ

బోథ్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న మంచినీటి సహాయకులకు ఈనెల 16 నుంచి 19 వరకు నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జీవన్‌రెడ్డి తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీలో పని చేసే మంచినీటి సహాయకులు తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరు కావాలన్నారు. శిక్షణను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, డీఈలు ఇవ్వనున్నారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయితే శిక్షణ పొందే వారికి భోజనం, వసతితో పాటు చివరి రోజున సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

ఇందిరమ్మ కమిటీ ఏజెన్సీ చట్టానికి విరుద్ధం : ఆదివాసీ సంక్షేమ పరిషత్

నార్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ కమిటీ జీవో విడుదల ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా ఉందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఆర్కా గోవింద్‌రావు మండళవారం ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. 5వ షెడ్యూల్డు ప్రాంతంలో పూర్తి హక్కులు ఆదివాసీ గిరిజనులకు ఉంటాయని, పెసా చట్టం గ్రామసభ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఉండాలని పేర్కొన్నారు. అయితే గత ప్రభుత్వాలు చేసిన తప్పులు ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేస్తోందని, ఏజెన్సీ చట్టాలు అమలు ఉన్నప్పుడు ప్రభుత్వం విడుదల చేసిన జీవో బీసీ, ఇతరులకు ఎలా కమిటీ సభ్యులుగా తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ జీవో రద్దు చేయాలని, పూర్తిగా ఏజెన్సీ చట్టాల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలి ఆయన పేర్కొన్నారు.



గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ, ఎన్‌ఏడీసీపీ వారి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ పశువ్యాధి నిరోధక టీకాలు, సామూహిక గాలి కుంటు వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని మండలంలోని రాజుర గ్రామంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల పశుపోషకులు జాగ్రత్త పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు రాథోడ్ జీవన్, సుశీల్‌కుమార్, సిబ్బంది వెంకన్న, నరేందర్, శివప్రసాద్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

‘టీకాలతోనే వ్యాధులను అరికట్టవచ్చు’

తలమడుగు(ఆంధ్రజ్యోతి): పశువులకు వచ్చే వ్యాధులను ముందుసుగా ఇచ్చే టీకాలతోనే అరికట్టవచ్చని సహకార సంఘం చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పల్లి (బి) గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆదిలాబాద్ వారి ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తలమడుగు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యక్రమం 15 అక్టోబరు నుంచి 14వ తేదీ వరకు.. నెల రోజుల పాటు కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు పశువులకు తప్పనిసరిగా పశు సంవర్ధక శాఖ సిబ్బందిచే టీకాలను ఇప్పించుకోవాలని కోరారు. అంతేకాకుండా బుధవారం ఇదే క్యాంపు ఝరి గ్రామంలో ఉన్నట్లు పశు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ దూద్ రామ్ రాథోడ్, పశు వైద్య సిబ్బంది సౌమ్య, హరీష్, పవన్, విజయ్, సుదర్శన్, గోపాల మిత్రులు డెయిరీ పార్మర్ రవీందర్‌రెడ్డి, , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బుద్ధుడి మార్గంలో పయణించాలి

ఇంద్రవెల్లి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రతిఒక్కరూ బుద్ధుడి మార్గంలో పయణించాలని శాంతి సామరస్యాలతో మెలగాలని పూజ్య భంతే జీవక్ అన్నారు. మంగళవారం మండలంలోని భీంనగర్, ప్రబుద్ధనగర్ కాలనీల్లో వర్షవాస్ ముగింపు, దమ్మ చక్ర పరివర్తన దివాస్ కార్యక్రమంలో భంతే పూర్ణ, ప్రజ్ఞశీల్‌లతో కలిసి పాల్గొని ముందుగా బుద్ధుడు, అంబేద్కర్ చితరపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బౌద్ధ వందనాన్ని సమర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మోమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్, ప్రధాన కార్యదర్శి వాగ్మారే కామరాజ్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుండే సంతోష్, నాయకులు కాంబ్లే సునీల్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



బౌద్ధ ఉపాసకుల ఉద్దేశించి మాట్లాడుతున్న పూజ్య భంతే జీవక్

సంక్షిప్త సమాచారం

రైతులకు అందుబాటులో శనగ విత్తనాలు

ఇంద్రవెల్లి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): రైతులకు అందుబాటులో శనగ విత్తనాలు ఉన్నాయని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(సొసైటీ) డిప్యూటీ సీఈవో తుమ్మల సునీల్ అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు 500 శనగ బస్తాలు అందుబాటులోకి ఉన్నాయని, బస్తా 25 కిలోలు, టీఎస్ రకం రూ. 2250 ఉందని, ఆధార్ కార్డు, పట్టా పుస్తకం జిరాక్స్ వెంట తేవాలని పేర్కొన్నారు. ఇందులో సిబ్బంది సురేష్, తదితరులు ఉన్నారు.

‘భీం 84వ వర్ధంతిని విజయవంతం చేయండి’

బోథ్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కొమురం భీం విగ్రహం వద్ద నిర్వహించే 84వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆదివాసీ హక్కుల పోరాట సమితి బోథ్ డివిజన్ అధ్యక్షుడు విశ్వేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ ఆదివాసీ నాయకులు, ఉద్యోగ సంఘం బాధ్యులు, ఆదివాసీ గూడెల పటేళ్లు, యువకులు తరలిరావాలని కోరారు. ఆయన వెంట మండల కమిటీ అధ్యక్షుడు కనక అమృతరావు, కార్యదర్శి మండాడి రాములు, తదితరులు ఉన్నారు.

మట్టి పనుల నిలిపివేత

బోథ్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం సమీపంలోని వ్యవసాయ భూముల పక్కన రోడ్డును ఆనుకొని కొనసాగుతున్న మట్టి పనులను ఆర్‌అండ్‌బీ అధికారులు నిలిపివేశారు. భవిష్యత్తులో వాహన చోదకులకు ఇబ్బందులు తలెత్తుతాయని గమనించిన అధికారులు పనులు నిలిపివేయాలని సూచించారు.

తప్పిన సోయా దొంగతనం

భీంపూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): అనుకోకుండా రైతు చేనులోకి రావడంతో సోయాబీన్ దొంగతనం ఆగిపోయింది. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని పిప్పల్‌కోటికి చెందిన రైతు కల్లెం భగవాన్‌రెడ్డి తన ఆరు ఎకరాలలో పండిన సోయాలను కోతల తర్వాత చేనులో ఉంచి ఇంటికి వెళ్లాడు. కాగా, మంగళవారం దుండగులు సోయాలను మూటలుగా కట్టి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే అదే సమయంలో రైతు చేనులోకి వారు పారిపోయారు. తర్వాత సదరు రైతు ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.



సోయాలను మూటలు కట్టారిలా..

డీఎస్సీ కౌన్సెలింగ్‌లో గందరగోళం

- ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో రసాబాస
- డీఈవో కార్యాలయం వద్ద ఉద్రిక్తత
- అభ్యర్థులకు న్యాయం చేయాలని ఉపాధ్యాయ, బీసీ సంఘాల డిమాండ్
- పలువురు నాయకుల అరెస్టు
- ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం : అదనపు కలెక్టర్ శ్యామలాదేవి



కౌన్సెలింగ్‌కు హాజరైన ఉపాధ్యాయ అభ్యర్థులు



డీఈవోతో మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భాగంగా మంగళవారం జిల్లాకేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో చేపట్టిన కౌన్సిలింగ్ ప్రక్రియ గందరగోళంగా మారింది. ఉపాధ్యాయ నియామకాల్లో విద్యాశాఖ గుడ్డిగా వ్యవ హరిస్తోందని, అనర్హులకు ఉద్యోగాలు కేటాయించి ర్యాంకులు సాధించిన వారిని పక్కన పెట్టారని, వివిధ ఉపాధ్యాయ సంఘాలు, బీసీ సంఘాల నేతలు మండిపడ్డారు. విద్యా శాఖాధికారి కార్యాలయంలో డీఈవో ప్రణీతను ఈ విషయమై నిలదీశారు. డీఎస్సీ నియామకాల్లో భారీ కుంభోకోణం జరిగిందని ఆరోపించిన నేతలు, ఇందుకు బాధ్యులైన వారిని గుర్తించాలని, అప్పటి వరకు కౌన్సెలింగ్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు డీఎస్సీలో నియామకమై ఆర్డర్ తీసుకున్న అభ్యర్థులకు పోస్టింగ్ కోసం మంగళవారం డీఈవో కార్యాలయంలో కౌన్సిలింగ్‌కు ఏర్పాట్లు చేశారు. ఉదయం 10 గంటలకు అభ్యర్థులు హాజరు కాగా.. కౌన్సెలింగ్ రద్దు అయ్యిందని, వచ్చిన వారు హాజరు సంతకం చేసి వెళ్లిపోవాలని తర్వాత కౌన్సెలింగ్ నిర్వహించే తేదీని చెబుతామని చెప్పారు. అయితే, అభ్యర్థులు హాజరు వేసుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో తిరిగి డీఈవో కార్యాల యం నుంచి మధ్యాహ్నం 2 గంటలకు కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని చెబుతూ సందేశాలను పంపారు. దీంతో అభ్యర్థులు పరుగు పరుగున డీఈవో కార్యాలయానికి చేరుకున్నారు. ఇదిలా ఉంటే జిల్లా స్థాయిలో రెండు, 12వ ర్యాంకులు సాధించిన తమకు ఉద్యోగాలు రాలేదని, తక్కువ ర్యాంకులున్న వారికి పోస్టులు ఎలా వచ్చాయని బాధితులు డీఈవో కార్యాలయం సిబ్బందిని నిలదీశారు. అదేవిధంగా ఓ మహిళ అభ్యర్థి ఎస్టీట్ అర్హత సాధించగా.. ఆమెకు ఎస్‌ఏ కేటగిరిలో ఎంపిక చేశారని, తాను ఎస్‌ఏ కాదని చెబుతున్నా.. పట్టించుకోవడం లేదని సదరు మహిళా అభ్యర్థి ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు అక్కడి చేరుకొని బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇదే విషయమై డీఈవో ప్రణీతను ఆమె ఛాంబర్‌లో నిలదీశారు. డైరెక్టర్ కార్యాలయం నుంచి తప్పిదం జరిగిందని.. డీఈవో వివరించే ప్రయత్నం చేసినా వివాదం సద్దుమణగలేదు. పోస్టింగ్‌కు ముందు ఖాళీల వివరాలు, ఆప్షన్లు స్వీకరించకుండా కౌన్సెలిం గ్ ఎలా నిర్వహిస్తారని? ప్రశ్నించారు. కౌన్సెలింగ్ ప్రక్రియను వాయిదా వేసి తప్పులను సరిదిద్దున తర్వాత నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యాలయ సూపరింటెండెంట్ కూడా బాధత రహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆయనను కూడా సస్పెండ్ చేయాలని కోరారు. డీఎస్సీ నియామకాల్లో చైర్మన్‌గా ఉన్న కలెక్టర్ సమక్షంలో కౌన్సెలింగ్ జరపాలని ఆయా సంఘాల నేతలు డిమాండ్ చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. నియామక ప్రక్రియలో అడ్డగోలుగా జరిగిన తప్పులకు, బాధితులకు జరిగిన అన్యాయానికి ఎవరు బాధ్యత వహిస్తారంటూ నేతలు నిలదీశారు. అనంతరం ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, జడ్పీ సీఈవో జితేందర్, డీఈవో కార్యాలయంలో డీఎస్సీ అభ్యర్థుల పోస్టింగ్ కౌన్సెలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామ ని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పేర్కొన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో తమను అనుమ తించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అదనపు కలెక్టర్‌ను కోరగా ఆమె సానుకూ లంగా స్పందించారు. అనంతరం కౌన్సెలింగ్ ప్రక్రియలో వారు పాల్గొన్నారు. దీంతో కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగింది.



- మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్యామలదేవి

పోలీసు స్టేషన్‌కు ఆందోళనకారుల తొలగింపు

అంతకుముందు డీఈవో కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది. డీఈవో కార్యాలయంలో అధికారులు నిర్వహించిన సమావేశంలో బాధిత అభ్యర్థులకు న్యాయం జరగకపోవడంతో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బీసీ, బీజేపీ నాయకులు ఆందోళనకు దిగారు. డీఈవో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. డీఎస్పీ జీవన్‌రెడ్డి, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. దీంతో కార్యాలయం వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. అదుపులోకి తీసుకున్న వారిని వీడిచి పెట్టాలని టూ టౌన్ ఎదుట పలువురు నాయకులు ఆందోళన చేపట్టడంతో వారిని పోలీసులు విడిచిపెట్టారు.

విరగ బూ(కా)సిన డ్రాగన్!

- ఇచ్చోడలో ఫలించిన ఓ యువ రైతు కష్టం
- లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం తథ్యమని నిరూపించిన పాముల ప్రవీణ్
- సేంద్రియ పద్ధతిలో డ్రాగన్ పండ్ల సాగు



7

అడ్డదారుల్లో ప్రయాణం!!

- బోథ్ గుండా మామూళ్లు ముట్టజెప్పి దర్జాగా రాకపోకలు
- వాహనం అడ్డుకున్న వారికి రూ.500 చెల్లింపులు
- నిఘా సారించి పట్టుకుంటామంటున్న పోలీసు అధికారులు



7

జోరుగా బీజేపీ సభ్యత్వ నమోదు : ఎమ్మెల్యే

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం మెదక్ సంగా రెడ్డి జిల్లాలో, అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న అటువంటి సభ్యత్వ నమోదు తీరును పరిశీలించారు. ప్రజా స్వామ్య దేశాల్లోనే ప్రపంచ దేశాలల్లోనే కాకుండా ఎక్కువ సభ్యులు కలిగిన పార్టీ బీజేపీ అన్నారు. ఏ ఇంటికి వెళ్లిన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకుంటు న్నారన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

● ఈనెల 20లోగా సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

నేరడిగొండ(ఆంధ్రజ్యోతి): ఈ నెల20లోగా సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని నేరడిగొండ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్‌చార్జీ గుమ్మడి భీంరెడ్డి అన్నారు. మంగళవారం నేరడిగొండ మండలంలోని ఆదివాసీ గిరిజనుల మారుమూల గ్రామాలైన పీచర, నాగమల్యాల్, మాట్లోది తదితర గిరిజన గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వారీగా నిర్దేశించిన సభ్యత్వ నమోదు లక్ష్యాలను పక్కాగా పూర్తి చేయాలని చెప్పారు. ఇందులో బీజేపీ మండల అధ్యక్షులు సాబ్లె సంతోష్‌సింగ్, బుగ్గారం శక్తి కేంద్ర ఇన్‌చార్జీ, ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు నారాయణ, పోలింగ్ బూత్ అధ్యక్షుడు భైరీ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం ఐకాస ఆధ్వర్యంలో నిరసన

ఇచ్చోడ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్వామిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ముస్లిం ఐకాస ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా పాటించిన దుకాణాల బంద్ ప్రశాంతంగా జరిగింది. అనంతరం ఇచ్చోడ ఎస్సై తిరుపతికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐకాస నాయకులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సరైన న్యాయం చేయాలి

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు సరైన న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శ్రీశైలం అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పాదయాత్ర మంగళవారం ఆర్‌అండ్‌బి విశ్రాంతి భవనం నుంచి ప్రారంభమైంది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం అక్కడే ఉన్న అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి సమర్పించారు. కారింగుల దామోదర్ జాతీయ జెండా ఊపి పాదయాత్రను సాగనంపారు. ఈ పాదయాత్ర ఈనెల 29న ఓయూ ఆర్ట్స్ కళాశాలలో ముగుస్తుందని తెలిపారు. ఇందులో సంఘం జిల్లా అధ్యక్షుడు సామలప్రశాంత్, నాయకులు సూజత్‌ఆలీ, తుడంరాములు, నరేందర్, శ్రీధర్, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

'విమర్శించే స్థాయి నాయకులకు లేదు'

ఉట్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మాలజాతి ముద్దుబిడ్డ, చెన్నూరు శాసన సభ్యుడు గడ్డం వివేక్ వెంకటస్వామిని విమర్శించే స్థాయి ఎంఆర్‌పీఎస్ నాయకులకు లేదని ఉట్నూర్ మండల మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్రదండి సుశీల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన వర్గీకరణ విషయంలో ఏ మాత్రం మాట్లాడలేదని, వర్గీకరణ చేయాలంటే 2024 జనాభా గణన పూర్తి చేసే వర్గీకరణ చేయాలని మాత్రమే అన్నారన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను మాల సంక్షేమ సంఘం నాయకులను విమర్శించినట్లుగా భావిస్తున్నామన్నారు. వర్గీకరణ విషయంలో మాలల జనాభాను ఖచ్చితంగా చూపించాలని అన్నారు. ఈ సమావేశంలో కాటం రమేష్, తౌటిఆశన్న, కడమండ్ల రాజమణి, నందం, కోడి ప్రభాకర్, మంత్రి రాజన్నలు పాల్గొన్నారు.

తరోడ(బి) మలుపు వద్ద బైక్ బోల్తా

జైనథ్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని తరోడ(బి) గ్రామ మూలమలుపు వద్ద మంగళవారం సాయంత్రం బైక్ అదుపు తప్పి బోల్తాపడింది. బైక్‌పై ఉన్న జైనథ్ గ్రామానికి చెందిన సోన్‌కుసురే ఆకాశ్(23) ఆయన భార్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాల పాలైన వీరిని చికిత్స నిమిత్తం 108 ద్వారా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.



ఆదిలాబాద్‌లో నివాళ్లు అర్పిస్తున్న సభ్యులు



తలమడుగులో జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం



సోనాలలో పాల్గొన్న పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, సభ్యులు

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

● ఆదిలాబాద్‌లో నివాళ్లు అర్పించిన నాయకులు, యువకులు

ఉట్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. జీవితమంతా శాస్త్రవేత్తగా విద్యావేత్తగా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన ఆదర్శప్రాయుడని కొనియాడారు. రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన మహనీయుడు భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం ఉట్నూర్ మండల అధ్యక్షుడు ఎరదండి సుశీల్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ కాటం రమేష్, రాష్ట్ర నేతకాని అధ్యక్షుడు గొల్లపల్లి నరసయ్య, నేతకాని జిల్లా ప్రధాన కార్యదర్శి దూట రాజేశ్వర్, మహిళ జిల్లా అధ్యక్షురాలు కడమండ్ల రాజమణి, ఎస్సీ వ్యతిరేక వర్గీకరణ పోరాట సమితి మండల ప్రధానకార్యదర్శి తౌటిఆశన్న, మండల కోశాధికారి అచ్చదేవానందం, కోడి ప్రభాకర్, పెంట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అమన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఆదిలాబాద్ అర్బన్(ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి, భారతరత్న కలాం జయంతి వేడుకలను అమన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆదిలాబద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అబ్దుల్‌కలాం చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. భారతరక్షణ రంగం బలోపేతానికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అబ్దుల్‌కలాం అని ఫౌండేషన్‌అధ్యక్షుడు అరాఫత్‌ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖలీల్ అహ్మద్, పరమేశ్వర్, అజీమ్ తదితరులున్నారు.

● కలాం సేవలు చిరస్మరణీయం

తలమడుగు(ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో బ్లూ భీం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం జయంతిని పురస్కరించుకుని అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లూ భీం యూత్ అధ్యక్షుడు గొంటిముక్కుల ప్రేమేందర్, గంగాధర్, గంగన్న, శివమణి, సందీప్, ఈశ్వర్, సాయి పాల్గొన్నారు.

● అబ్దుల్ కలాం చేసిన సేవలు మరువలేం

బోథ్(ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివని పూలే వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు



ఉట్నూర్‌లో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

గాజుల పోతన్న పేర్కొన్నారు. మంగళవారం ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని సోనాల గ్రామంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి రాష్ట్రపతిగానే కాకుండా ఒక గొప్ప శాస్త్రవేత్తగా పేరు పొందాలని ఆయనను పూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు కలాం అబ్దుల్ అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ సభ్యులు అమృతరావు, కె.శేఖర్, గోరే భాయ్, అంకుష్, మహమూద్ చెట్లపల్లి అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్మూలనపై ప్రత్యేకదృష్టి

● గ్రామాల్లో డీఎల్‌పీవో ఫణీంధర్ ఆకస్మిక తనిఖీలు

తలమడుగు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్మూలనపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకదృష్టి సారించాలని డీఎల్‌పీవో ఫణీందర్ కోరారు. మంగళవారం మండలంలోని సుంకిడి, పల్సి(బి) గ్రామాల్లో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎల్‌పీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా రోడ్లపై చెత్త చెదారం, మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అంతేకాకుండా గ్రామాల్లో గల రక్షిత మంచినీటి వాటర్ ట్యాంకులను దినం తప్పి దినం క్లోరినేషన్ చేయాలని సూచించారు. అదే విధంగా గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన సెరిగేషన్ షెడ్డులో తడి చెత్త, పొడి చెత్త వేరుగా సేంద్రియ ఎరువును తయారు చేయాలని సూచించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలన్నారు. అనం తరం గ్రామ పంచాయతీ రిజిష్టర్‌ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. హరితహారం కింద నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో చిలుకూరి సుధీర్‌రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి సచిన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.





గ్రామ పంచాయతీ రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో (ఇన్‌సెట్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తూ..)



సమావేశంలో పాల్గొన్న ఆదిలాబాద్ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి

ముఖ్య నాయకుల సమావేశంలో కంది

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి సీతక్క, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలతో పాటు పార్టీకి సంబంధించి పలు రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వివేక్, వెడ్మబొజ్జు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు శ్రీహరిరావు, కంది శ్రీనివాస్‌రెడ్డి, ఆడే గజేందర్, రావిశ్రీనివాస్, శ్యాంనాయక్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చల్లించాలి



మాట్లాడుతున్న జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్ రాక డిగ్రీ కళాశాల నిర్వహణ భారంగా మారిందని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల సంఘం ఆదిలాబాద్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ కోసం పోరాడిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు స్పందించడం లేదన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని కోరారు. సమావేశంలో ఆర్గనైజింగ్ సభ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు నిరవధికంగా మూతపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించాలని డిమాండ్ చేస్తూ టీపీడీపీఎంఏ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం డిగ్రీ కళాశాలలను ఆయా యజమాన్యాలు మూసివేసి నిరవధిక బంద్ పాటించారు. ఈ సందర్భంగా కళాశాలల ఎదుట నిరవధిక బంద్ ఉందని తెలియజేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

కంది పంటను తొలగించిన అధికారులు

కాగజ్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ అటవీ ప్రాంతంలోని కడంబా శివారులో పోడు భూముల్లో వేసిన కంది పంటను అటవీ శాఖ అధికారులు, సిబ్బంది మంగళవారం తొలగించారు. ఈ విషయంలో గ్రామస్థులు అడ్డుకున్నప్పటికీ కూడా ఏ మాత్రం వినిపించుకోకుండా పంటలను పీకేయడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంది పంట ఏపుగా వచ్చిందని ఈ సమయంలో తమ పంటను నాశనం చేయడం ఎంత వరకు సమంజసమని రైతులు వాపోతున్నారు. కడంబా శివారులోని భూములు అటవీ శాఖ ప్లాంటేషన్‌కు కేటాయించారని ఈ స్థలంలో పంటలు వేయొద్దని చెప్పినా వినడం లేదని అధికా రులు చెబుతున్నారు. కాగా మరో మూడు నెలలు గడిస్తే తమ పంట చేతికొచ్చేదని, ఇప్పుడు నష్టం వచ్చిందని పోడు రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై ఎఫ్‌ఆర్వో శశిధర్ బాబును వివరణ కోరగా ఎఫ్‌డీవో ఆదేశాల మేరకు తాము పంటలను తొలగించామని తెలిపారు.


అసౌకర్యాల మధ్య కౌన్సెలింగ్

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 15: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన డీఎస్సీ కౌన్సెలింగ్ అసౌకర్యాల మధ్య అర్ధరాత్రి వరకు కొనసాగింది. విద్యాశాఖ అధికారులు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం నుంచి కౌన్సెలింగ్‌ను వాయిదా వేయలంటూ సందేశం రావడం తో జిల్లా కేంద్రానికి తరలి వచ్చిన అభ్యర్థుల్లో గందర గోళం నెలకొంది. మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి ప్రభు త్వం నుంచి కౌన్సెలింగ్‌ను కొనసాగించాలని విద్యశాఖ అధికారులకు ఆదేశాలు వచ్చాయి. దీంతో కౌన్సెలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. కౌన్సెలింగ్ నిర్వహి స్తున్న పాఠశాల ఆవరణలో ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో అభ్యర్థులు ఇబ్బం దులు పడ్డారు. పాఠశాల గదుల్లో విద్యుత్ దీపాలు లేకపోవడంతో పూర్తిగా చీకటిలోనే అభ్యర్థులు ఉండాల్సిన పరిస్థితులు ఉత్పన్న మయ్యాయి. సెల్‌ఫోన్ వెలుతురులోనే నియామక ఖాళీల జాబితాలను అభ్యర్థులు పరిశీలించుకున్నారు.

మాజీ మంత్రి కేటీఆర్ పై

ఉట్నూర్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు

● మూసీనది ప్రక్షాళనపై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ ఫిర్యాదు ● కాంగ్రెస్ నేత ఆత్రం సుగుణ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పోలీసుస్టేషన్‌లో కేటీఆర్‌పై నమోదైన కేసు ఎఫ్ఐఆర్ కాపీ

ఆదిలాబాద్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి కేటీఆర్‌పై ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పోలీసుస్టేషన్లో కేసు నమోదు అయ్యింది. గత పక్షం రోజుల క్రితం మూసినది ప్రక్షాళనపై కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ నేత ఆత్రం సుగుణ మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చిందని ఆ హామీలను పక్కన పెట్టి ఇప్పుడు మూసీ ప్రక్షాళనపై పడ్డారని మాజీ మంత్రి ఆరోపణలు చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన కుర్చీని కాపాడుకోవడానికి రూ.150కోట్ల ప్రాజెక్టులో రూ.25 వేల కోట్లు ఢిల్లీ కాంగ్రెస్‌కు పంపించాల్సి ఉంటుందని మాట్లాడడం సరైంది కాదన్నారు.

కాంగ్రెస్ నేత ఆత్రం సుగుణ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్తాయని ముఖ్యమంత్రి స్థాయిని తగ్గించేలా నిరాధారమైన ఆరోపణలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆత్రం సుగుణ గత నెల 30న ఉట్నూర్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు అక్టోబరు 14న సెక్షన్ 352, 353(2), 356 (2) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా స్పందించడం లేదు. మంగళవారం పోలీసుస్టేషన్ తనిఖీ పేరిట జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఉట్నూర్‌లో పర్యటించారు. అయితే మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు నమోదు కావడం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

పట్టణ ఆర్పీల కనీస వేతనం అమలు చేయాలి : సీఐటీయూ

నిర్మల్ కైన్‌గేట్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పట్టణాలకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారు. మంగళవారం టీఎస్‌జీవో భవనంలో పట్టణ ఆర్పీల జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం పట్టణ ఆర్పీల సమస్యలపై జిల్లా కలెక్టర్, ఏవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బొమ్మెన సురేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో నిర్మల్ జిల్లాలో 3 మున్సిపాలిటీల్లో దాదాపు 92 మంది ఆర్పీలు పని చేస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీ ఉన్న ఎస్‌హెచ్‌జీ, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్‌లకు బుక్‌కీపింగ్, మహిళలకు బ్యాంక్ రుణాలు, స్త్రీనిధి నుండి రుణాలు ఇప్పించడం, ఆ రుణాలను సకాలంలో చెల్లించేలా చూడటం, మహిళల అభివృద్ధికి మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నారన్నారు. ఆర్పీలకు కనీస వేతనం రాష్ట్రంలో అమలవుతున్న జీవో నెంబర్ 60 ప్రకారం 16,600 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి ఆర్పీకి 10 లక్షల సాధారణ బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఆర్పీలకు ప్రతి నెల రెగ్యులర్‌గా వేతనాలు ప్రభుత్వమే వారి వ్యక్తిగత ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్పీలకు ఒకే రకమైన డ్రెస్ కోడ్ ఉండాలని, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న బొమ్మెన సురేష్

నూతన జిల్లా కమిటీ ఎన్నిక...

నూతన జిల్లా కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా బొమ్మెన సురేష్, జిల్లా అధ్యక్షురాలు గడ్డం భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులుగా రాజు, సల్మా, ఏ.పద్మ, స్వరూప, ప్రధాన కార్యదర్శిగా దుర్గేజ్యోతి, సహాయ కార్యదర్శులుగా వరలక్ష్మి, నీరజ, సిహెచ్. లక్ష్మి, నర్సయ్య, జిల్లా కోశాధికారిగా కృష్ణవేణిలను ఎన్నుకున్నారు.

బస్సు ప్రయాణికుడికి పర్సు అప్పగింత

ఉట్నూర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ డిపో బస్సులో పర్సు నగదు పోగొట్టుకున్న బాధితునికి ఉట్నూర్ డిపో అధికారులు మంగళవారం అప్పగించారు. మంచిర్యాల నుంచి ఉట్నూర్ వస్తున్న బస్సులో ఉడుంపూర్‌కు చెందిన ప్రయాణికుడు పర్సుపోగొట్టుకున్నాడు. కండక్టర్ సంగీత, డిపో సూపరింటెండెంట్ శకుంతల బాధితుడికి అప్పగించారు.

సర్వేను పరిశీలించిన తహసీల్దార్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 15 : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాంద(టీ) గ్రామంలో చేపట్టిన ఎల్ఆర్ఎస్ సర్వేను మంగళవారం తహసీల్దార్ భుక్యా గోవింద్ తనిఖీ చేశారు. సర్వే పని తీరును పరిశీలించారు. సర్వే చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

నర్సాపూర్(జి), అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని టెంబుర్ని గ్రామంలో మంగళవారం పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి ముక్తార్ మాట్లాడుతూ... మంగళవారం నుండి నవంబరు 14 వరకు పశువులకు టీకాలు వేయడం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఏఈకి సన్మానం



శాలువా కప్పి సన్మానిస్తున్న ఏఈ శ్రీనివాస్

సోన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : సోన్ మండల విద్యుత్ శాఖలో పనిచేసి బదిలీపై వెళ్తున్న వారికి మంగళవారం ఏఈ శ్రీనివాస్ సిబ్బందికి సన్మానం చేశారు. ఏఈ శ్రీనివాస్‌తో పాటు లైన్ ఇన్స్‌పెక్టర్లు, లైన్‌మెన్లు బదిలీ అయ్యారు. ఏఈ శ్రీనివాస్ దస్తురాబాద్‌కు బదిలీ కాగా లైన్ ఇన్స్‌పెక్టర్లు, లైన్‌మెన్లకు శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార హక్కు వారోత్సవాలు నిర్వహించాలి

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : సమాచార హక్కు వారోత్సవాలు నిర్వహించాలని కోరుతూ మంగళవారం సమాచార హక్కు వికాస సమితి జిల్లా కోఆర్డినేటర్ కూన గంగాధర్ అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ నెల 19 వరకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్పీ, ఆర్డీవో, తదితర అధికారులకు వేరువేరుగా వినతి పత్రాలు అందించారు.

ఉపాధ్యాయులు విధులను నిర్లక్ష్యం చేయొద్దు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విధులను నిర్లక్ష్యం చేయకుండా విద్యార్థులకు మంచి భవిష్యత్‌ను అందించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్న పాఠశాలలో మంగళవారం నిర్వహించిన డీఎస్సీ-2024 అభ్యర్థుల కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 340 పోస్టులు ఖాళీ ఉం డగా కౌన్సెలింగ్‌కు 270 మంది హాజరయ్యారని అన్నారు. ఉపాధ్యాయులుగా నియమితులైన వారు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు.

సమస్యలు పరిష్కరించుకోవాలి

ఆసిఫాబాద్, అక్టోబరు 15: సిర్పూర్ పేప రు మిల్లు ప్రతినిధులు, లారీ ఓనర్స్ అసోసి యోషన్ సభ్యులు సమస్యలను సమన్వ యంతో సమరస్యంగా పరిష్కరించుకోవాలని మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.



ప్లాస్టిక్ నిషేధం అమలేది?

• గ్రామాల్లో యథేచ్ఛగా వాడకం • అవగాహన కల్పించని అధికారులు

నేరడిగొండ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రాణహానిగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగం రోజు రోజుకూ పెరుగుతుండడమే ఇందుకు నిదర్శనం. భూమిలో కరిగిపోయే, కరుగలేని ప్లాస్టిక్ వాడకంతో వాయు కాలుష్యం, ఇతర సమస్యలు తలెత్తే ఆవకాశాలు ఉన్నాయని అవగాహన కల్పించినా ప్రజలు పట్టించుకోవడం లేదు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంలో అధికారులు సైతం విఫలమవుతున్నారు.

• పర్యావరణానికి ముప్పు

గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ నిషేధం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిళ్ల వాడకం రోజురోజుకు పెరిగిపోతోంది. చెరువులు, వాగులు, కుంటల్లో ప్లాస్టిక్ సంచులు పడేయడంతో నీరు కలుషితమవుతోంది. దీంతో మూగజీవాలకు హాని కలిగి మృత్యువాత పడుతున్నాయి. భూమిపై ఉన్న ప్రాణులే కాక నీటి వనరుల్లో ఉండే జలచరాలు సైతం ప్లాస్టిక్‌ను తిని ప్రాణాపాయానికి గురవుతున్నాయి.

• అవగాహన కరువు

ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందనే విషయంపై ప్రజలకు తెలియడం లేదు. ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధంపై కేవలం ప్రకటనలకే పరిమితమవుతోంది. వీటి ఆవసరం తీరగానే ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వస్తువులు వేయడంతో భూమి కలుషితం అవుతోంది. ప్లాస్టిక్‌తో వాయుకాలుష్యం ఏర్పడి పలు వ్యాధులు వచ్చే అవకాసం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాస్టిక్ నిషేధించాలని ప్రజలు కోరుతున్నారు.



అవగాహన కల్పించాలి

• జాదవ్ రమేష్, ఈశ్వపూర్ మాజీ సర్పంచ్

ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి అధికారులు ప్రజలకు వివరించి చైతన్యం చేయాలి. గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు వినియో గించకుండా చర్యలు చేపట్టాలి.



ప్లాస్టిక్‌ను నిషేధించాలి

• జాదవ్ మహేందర్, లైవ్ జిల్లా అధ్యక్షుడు

ప్లాస్టిక్ కవర్లను వినియోగించడం వల్ల చాలా అనర్థాలు ఉన్నాయి. అందరూ ప్లాస్టిక్ కవర్ల వినియోగంతో పొంచి ఉన్న ప్రమాదాలను తెలుసుకోవాలి. ప్లాస్టిక్‌కు బదులు పేపర్ సంచులు వాడాలి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలి.

బోరు మరమ్మతులు చేయించండి మహాప్రభో!

• 15 రోజులుగా మరమ్మతులకు నోచుకోని బోరుమోటారు

• పట్టించుకోని అధికారులు

ఇంద్రవెల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని భీంనగర్ కాలనీలో తాగునీటి బోరుమోటారు పాడవడంతో తాగునీటి కొరత ఏర్పడింది. దీంతో 15రోజులుగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో బోరు మరమ్మతులను అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. 15రోజుల కిందట బోరుమోటార్, స్టార్టర్ కాలిపోగా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి కేంద్రీకరించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



మరమ్మతులకు నోచుకోని బోరుమోటారు

మార్కెట్‌లోకి సీతాఫలాలు

• భారీగా పెరిగిన ధరలు • కొనలేని పరిస్థితిలో పేద కుటుంబాలు • కోతుల బెడదతో దిగుబడి తగ్గిందంటున్న వ్యాపారులు

నేరడిగొండ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): చలికాలం రాగానే విరివిగా లభించే అమృత ఫలం సీతాపలం, దినినే కస్టర్డ్ యాపిల్, తెలంగాణ యాపిల్ అని పిలుస్తుంటారు. అయితే ఈ పండు ప్రస్తుతం మధ్యతరగతి వారికి అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. ఈసిజన్‌లో వివిద కారణాలతో పండ్లు తక్కువగా దొరకడంతో ధరలు పేరిగి కేవలం ధనికులే విటిని కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది.

• సీతాఫలంలో ఏముంటాయంటే..

మధుర ఫలంగా పిలుచుకునే సీతాఫలంలో మానవ శరీరానికి మేలు చేసే అనేక రకాల ఔసద గుణాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా సీతాపలంలో ఐరన్, ఫాస్పరస్, మెగ్నీషియం, విటమిన్-సీ పుష్కలంగా లభిస్తాయి. వంద గ్రాముల సీతాపలంలో 68.6 గ్రాముల తేమ, 1.6 గ్రాముల కొవ్వు, 26.2 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 2.4 గ్రాముల పీచు పదార్థాలు, కాల్షియం, థయామిన్, రైబోఫ్లోవిన్, నియాసిన్ లాంటి పోషక విలువలు ఉంటాయి.

• ఫలం చేసే మేలు..

సీతాఫలంలో లభించే ఔషధ గుణాలు మానవాళికి అనేక రకాలుగా మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు. ఈ కాయ పచ్చిగా తినేందుకు అస్సలే పనికి రాదు. దీన్ని రసం రూపంలో కంటే నేరుగా తినడమే మంచిది. సీతాఫలంలోని గుజ్జు నోటిలోని జీర్ణరసాలను పేంచుతుంది. తద్వారా జీర్ణక్రియా వేగవంతమవుతుంది. కేవలం పండులోని గుజ్జే కాకుండా వాటి బెరడు, గింజలు, ఆకులు కూడా ఆరోగ్యాన్ని అందిస్తాయి. రోగ నిరోధక శక్తి పుష్కలంగా ఉండే ఈ సీతాఫలాన్ని గర్భిణులు తినడం వల్ల శిశువు మెదడు, నాడీ వ్యవస్థతోపాటు రోగనిరోధక శక్తి పేరిగేందుకు దోహదపడుతాయి. సీతాఫలంలో ఉండే విటమిన్ బీ-6 అస్తమాను నిరోధిస్తుంది. సీతాఫలంలో మెగ్నీషియం అదికంగా ఉండడం మూలంగా హర్ట్‌ఎ టాక్ రాకుండా కాపాడుతుంది. కాపర్, డైటరీఫైబర్, ఉండడంతో జీర్ణ వ్యవస్థ మెరుగుపడి, మలబద్ధకాన్ని నివారిస్తుంది. బిపిని. కొలస్ట్రాల్ ను తగ్గిస్తుంది. ఐరన్ పుష్కలంగా ఉండడంతో అనీమియాను దరిచేరనీయదు. విటమిన్-సి, రైబోఫ్లోవిన్‌లతో కంటి చూపును మెరుగుపరిచేందుకు దోహదపడుతుంది. మెగ్నీషియంతో కీళ్ల నొప్పులు మటుమాయం అవు తాయి. చర్మ వ్యాధులు, చర్మ క్యాన్సర్, లేజీనెస్‌ను లేకుండా చురుకుగా ఉండేవిధంగా పని చేస్తుంది.





• దసరా- దీపావళి మధ్యలో మార్కెట్‌కు..

అన్నిరకాల పండ్లను మార్కేట్లో కల్తీ చేస్తున్నారని మనకు తెలుసు. కానీ కేవలం ప్రకృతి అందించే మధుర ఫలంగా, ఎలాంటి కల్తీ లేకుండా సహజ సిద్ధంగా లభించే పండు కావడంతోపాటు ఆనేక పోషక విలువలు ఉంటాయి. అందు కే జనం ఈ పండును తినేందుకు ఇష్టపడుతారు. అడవులు, గుట్ట లు, బీడుభూములు, ఇంటి పెరట్లో ఎక్కడైన పెరుగుతుంది. ఈ పం డును తిన్న వేంటనే శక్తిని అందిస్తుంది. పల్లేటూర్లలో నుంచి ఈ పండ్లను సేకరించి పట్టణాలలో, రోడ్లవేంట వికరయిస్తూ వ్యాపారు లు సోమ్ము చేసుకుంటారు. దసరా- దీపావళి పండుగ మద్యలో ఈ పండ్ల ఎకుకవగా వస్తూంటాయి. అయితే చెట్టుమీద పండిన పండు తింటే ఆ రుచిని మాటల్లో వర్ణించలేమనేది చెప్పక తప్పదు

• పెరిగిన కోతుల బెడద..

అడవులు తరిగిపోవడంతో వీటా ఉత్పత్తి సైతం గణనీయంగా తగ్గిపోయింది. దీనికి తోడు కోతుల బెడద పెద్ద సమస్యగా మారడంతో ఈ పండు అన్ని వర్గాల వారికి అందుబాటులో లేకుండా పోయింది. నేరడిగొండ మండల కేంద్రంలో కొందరు మహిళలు సీతాఫలాలను గత 10రోజులుగి విక్రయిస్తూన్నారు. పండు క్వాలిటిని బట్టి ఓక్కో పండును రూ.10 నుంచి 15కు విక్రయిస్తూన్నారు. ధరలు పేరగడంతో ఈ సిజన్ సీతాఫలాలు కేవలం ధనికులకే అన్నట్లు నడుస్తోంది. దీంతో ఈ పండ్లు సామాన్యులకు అందకుండా పోతోంది. అందుకే ఈ సీజన్‌లో మధుర ఫలాలు చేదెక్కాయని, సా మాన్యులకు అందకుండా పోయా యని చర్చించుకుంటున్నారు.

కోకస్‌మన్నూర్‌లోని డ్రాగన్ పండ్ల తోట





విరబూసిన డ్రాగన్

• ఫలించిన కష్టం

• వినూత్న ఆలోచనకు కృషి చేసిన రైతు

ఇచ్చోడ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): అనుభవం ఉన్న రంగంలో ఎలాగైనా రాణించవచ్చు. ఎలాంటి అనుభవం లేకున్నా ఆ రంగంలో అడుగుపెట్టడం సహసోపేతమైన నిర్ణయమే అవుతోంది. కానీ ఏదైనా చేయాలన్న తపన ఉంటే చాలు రెక్కలు కట్టుకుని ఆకాశాన్ని అందుకోవచ్చని ఓ యువరైతు నిరూపిస్తున్నాడు. సంకల్పం, పట్టుదలతో లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం తథ్యమని కోకస్ మన్నూర్ గ్రామానికి చెందిన పాముల ప్రవీణ్ చెబుతున్నారు. ప్రభు త్వ ఉద్యోగస్థురాలైన ప్రవీణ్ భార్య శీలారాణి ప్రస్తుతం ఇచ్చోడ మండలంలోని జామిడి గ్రామంలో ఎంపీపీఎస్ పా ఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. భర్తకు చెదోడువాదోడుగా ఉం టూ వారి సూచనలు, సలహాలు మేరకు కోకస్ మన్నూర్ గ్రామశివారులోని 1.5 వ్యవసాయ భూమిలో డ్రాగన్ పం డ్లసాగుకు ప్రణాళిక వేసుకున్నాడు. సుమారు రూ.8లక్షలు వెచ్చించి సాగుకు తగిన ఏర్పాట్లు చేసుకున్నారు. హైదరాబాద్‌లోని సంగారెడ్డి, మహారాష్ట్ర సోలాపూర్ సోలాపూర్ నుంచి మొక్కలను తెప్పించారు. 2023 జూన్‌లో 1.5 ఎకరాల విస్తీర్ణంలో 8వేల డ్రాగన్ మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేసుకున్నాడు. మొత్తం సేంద్రీయ పద్ధతిలో రసాయన రహిత డ్రాగన్ ఫ్రూట్ సాగుచేస్తున్నారు. అంతర పంటగా సోయా, ఇంటి అవసరాలకు ఇతర పంటలు తీసు న్నారు. కషాయాలతో పంటలు పండుతాయా అని స్థాని కులు నిరుత్సాహపర్చినా పట్టించుకోలేదు. ప్రయత్నం ఆపకు ండా స్వయంగా పని చేస్తూ, తోట ఆలనా పాలన చేస్తు న్నారు. ఇటీవల తోటలో డ్రాగన్ పూలూ విరబూస్తున్నాయి. వెనువెంటనే కాసిన కాత పండులా మారుతున్నాయి. వాటిని చేసి ఆయన తన కష్టానికి ఫలితం వస్తోందని సంబర పడతున్నారు. ఒక్కో పండు అరకిలో బరువు ఉంది. సేంద్రియ ఎరువులు, కషాయాలు పిచికారీ చేశారు. ఇప్పుడు పండ్లు వస్తున్నాయి. కష్టానికి ఫలితం దొరికింది. సంతోషం గా ఉందని రైతు తన అనుభవాన్ని 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.



డ్రాగన్ పండ్ల తోటలో పని చేసుకుంటున్న రైతు ప్రవీణ్

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram finance Ltd, Adilabad branch, agreed to accord loan to Borrower & Property holder : KALAMALLA RAJESH S/o. KALAMALLA LINGAIAH, R/o, H.NO , 3-6-208, Tatiguda, Mandal & Dist. Adilabad. R/o, by mortgage of the schedule property mentioned below. The above propective loan agreed to create first charge against property mentioned below in favour of my client company. If any person having any title, claim, or objection of what so ever nature may put forth their claims before me within 7 days of this notice. The objection raised afterwards shall be deemed to be "Waived" and not binding on my clait company and my client shall proceed further for according above loan.

SCHEDULE

The Plot No.14 Total Measuring 1066 Sft = 118.44 Sq Yards = 99.03 Sq Mtrs In Sy No.217. VLTN/Assessment No.2109402434. Situated at Ward No.2, Block No.2, Revenue Village Adilabad, locality of Khanapur Mandal & District Adilabad within the limits of Municipality Adilabad, under the jurisdiction of District, Registration District & Sub-District Adilabad.

Bounded as follows:

East: Road, **West**: Land of Santosh & Graveyard, **North**: Remaining Land In Sy No.217, **South**: Plot No.15

Sd/- BIPIN KUMAR PATEL Advocate, Adilabad. Cell: 9440005500

అనుమతులు లేకుండా

అడ్డదారుల్లో ప్రయాణం

• మామూళ్లు ముట్టజెప్పి దర్జాగా రాకపోకలు • వాహనం అడ్డుకున్నవారికి రూ.500 చొప్పున చెల్లింపులు

బోథ్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండలం మీదుగా ప్రతీరోజు ఎలాంటి అనుమతులు లేకుండా దాదాపు 20 బస్సు సర్వీసులు స్లీపింగ్ కోచ్‌లు నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులతో మహారాష్ట్ర తరలిపోతున్నాయి. వివరాల్లోకి వెళితే.. బెంగుళూరు నుంచి ఉత్తర్‌ప్రదేశ్ వరకు ఈ వాహనాలు ప్రతీరోజు 20 వరకు ఈ రూట్లో ప్రయాణిస్తున్నాయి. అయితే 35 మంది ప్రయాణీకులకు బస్సుల్లో ప్రయాణించే అనుమతి ఉంటే దాదాపు 60నుంచి 70 మందిని తీసుకువెళుతున్నారు. అంతేగాక బస్సుల్లో గూడ్స్ క్యారియర్‌లో వలే సామగ్రి తరలించుకు వెళుతున్నారు. దీంతో ఈ రూట్‌లో మితిమీరిన వేగంతో వెళ్తున్న ఈవాహనాల వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని, ఈ రూట్‌లోని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఆపితే 500 మాముళ్లు కిక్కిరిసిన ప్రయాణీకులతో ఎలాంటి అనుమతులు లేకుండా వెళ్తున్న ఈ వాహనాలను చెక్‌పోస్టుల వద్ద అక్కడ ఉండే సిబ్బంది ఆపితే మూడు చెక్‌పోస్టుల్లో విధులు నిర్వహించే సిబ్బందికి ఒక్కో సర్వీస్ వారు 500 రూపాయల చొప్పున మాములుగా ఇవ్వడం జరుగుతుంది. 44వ నెంబర్ జాతీయ రహదారి నుంచి మహారాష్ట్రలోని కిన్వాట్ వెళ్లే అంతర్రాష్ట రహదారిపై నుంచి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి వెళుతున్నాయి.

• అంతా నేపాల్, యూపీ రాష్ట్ర ప్రయాణికులే..

ఈ రూట్‌లో వెళ్తే వాహనాలలో పెద్దమొత్తంలో ఉత్త ర్‌ప్రదేశ్, నేపాల్‌కు చెందిన ప్రయాణీకులు ఉన్నారు. వీరంతా బెంగుళూరు హైదరాబాద్‌లో వివిధ ప్యాక్టరీలలో పనిచేసేవారని తెలిసింది. 44వ జాతీయ రహదారిని మీదుగా వెళితే బోరజ్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలలో వీరి బండారం బయటపడుతుంది. ఈ రూట్‌లో ఎలాంటి ప్రయాణపు పర్మిషన్లు లేకుండా తరలిపోతున్నాయని తెలిసింది. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ప్రయాణీకులతో వెళ్తున్నప్పుడు ఆయా రాష్ట్రాలకు పన్ను చెల్లించి ప్రయాణీకులను తీసుకువెళ్లాల్సి ఉంటుంది. అయితే కెపాసిటీకి మించి ప్రయాణీకులను తీసుకువెళితే ఒక్కో ప్రయాణీకులపై 35 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అంతేగాక ఒక రాష్ట్రం నుంచి ఇంకో రాష్ట్రానికి ప్రయాణీకులను తీసుకువెళ్లాలంటే రూ.90వేల పర్మిషన్ కోసం చెల్లించాల్సి ఉంటుందని రవాణాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఈవ్యవహారం అంతా అధికారులకు తెలిసి నడుస్తుందా తెలియకుండా నడుస్తుంది అనేది అనుమానం వ్యక్తం అవుతుంది.



• హోటల్ యజమాని కనుసన్నల్లో..

44వ జాతీయ రహదారిపైనున్న ఓ దాబాహోటల్ యజమాని ఈ వాహనాల రాకపోకలపై కన్నేసి ఉంచుతారు. ఆయన దాబా వద్ద ప్రయాణీకులతో వచ్చిన వాహనాలు ఆపడం జరుగుతుంది. అక్కడ ప్రయాణీకులు భోజనాలు చేసి తిరుగు ప్రయాణం అవుతున్నారు. అయితే ఈ ప్రయాణీకులతో వెళ్లే వాహనాలపై దాబాహోటల్ యజమాని నిఘా వేసి ఉంచుతున్నారు. వాహనాలను ఎవరైనా మధ్యవర్తిగా వచ్చి ఇబ్బందులు తొలగిస్తున్నారు. ఏ స్థాయి అధికారులు వచ్చినా ఆ స్థాయిలో ముడుపులు ముట్టజెప్పి వాహనాలను పంపించి వేస్తున్నట్లు తెలిసింది.

• నిఘా వేసి పట్టుకుంటాం - సీఐ

అంతరాష్ట్ర రహదారిపైన మితిమీరిన ప్రయాణీకులతో ప్రయాణిస్తున్న వాహణాలను నిఘా వేసి పట్టుకోవడం జరుగుతోందని బోథ్ సీఐ రమేష్ తెలిపారు. ఈ విషయం తమ దృష్టికి రాలేదని త్వరలోనే వాహనాలను నిఘా వేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అవసర మైతే రవాణా శాఖ అధికారులకు విషయం తెలిపి వాహనాలను నిలిపివేస్తామన్నారు.




అన్నప్రసాదానికి బియ్యం వితరణ

నిర్మల్ అర్బన్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) నిత్యాన్నప్రసాదాన్ని అందిస్తూ నిత్యం ఎంతో మంది ఆకలిని తీరుస్తున్న మహత్కార్యంలో నేను సైతం అంటూ వైద్య దంపతులు ముందుకు వచ్చారు. జిల్లా కేంద్రంలోని గండిరామన్న దత్తసాయి ఆలయ ప్రాంగణంలో ప్రతినిత్యం నిర్వహిస్తున్న అన్నప్రసాద కార్యక్రమానికి తమవంతుగా డాక్టర్ శోభారాణి, డాక్టర్ సుభాష్‌రావు దంపతులు ఐదు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు. గండిరామన్న ఆలయంలో అన్నప్రసాద నిర్వాహకుడు, సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షుడు లక్కడి జగన్మోహన్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా సాయి దీక్ష సేవా సమితి, అన్నప్రసాద నిర్వాహకుల ఆధ్వర్యంలో డాక్టర్ సుభాష్‌రావును సన్మానించారు.

పోలీసుశాఖ ఆధ్వర్యంలో
షార్ట్ ఫిలిం పోటీలు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫర్లకు షార్ట్‌ఫిలిం పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ జానకీషర్మిల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21న అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పోలీసుల త్యాగాలు, విధుల్లో ప్రతిభను తెలిపేలా ఇటీవల తీసిన 3 ఫోటోలు, 3 నిమిషాల షార్ట్ ఫిలిం తీసి ఈ నెల 20లోగా సమీప పోలీసు స్టేషన్‌లో అందజేయాలన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలుంటాయని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు విచక్షణతో కూడిన మొబైల్‌ఫోన్ వినియోగం, డిగ్రీ ఆపై విద్యార్థులకు తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంపై ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూభాషల్లో రాసి మెయిల్‌కు పంపించాలని కోరారు. వివరాలకు 8712577719 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

నామినేటెడ్ నజరానా



- ఇక పదవుల పంపకం షురూ
- ఇందిరమ్మ కమిటీలతో కిందిస్థాయి శ్రేణులకు గుర్తింపు
- రాబోయే స్థానిక ఎన్నికలకు ఊపు

నిర్మల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ కోసం ఏళ్ల నుంచి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలందరికీ తప్పనిసరిగా గుర్తింపు ఇచ్చి నామినేటెడ్ పదవులలో వారికి తప్పనిసరిగా ప్రాధాన్యత కల్పిస్తానంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ క్రమంగా నెరవేరుతోంది. ఇందులో భాగంగానే దాదాపు 10 ఏళ్ల నుంచి ఎలాంటి పదువులు లేకపోయినా, ప్రాధాన్యత దక్కకపోయినా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఆ పార్టీ కోసం పనిచేస్తున్న ద్వితీయశ్రేణి నాయకులు, కిందిస్థాయి కార్యకర్తలకు ఇప్పుడు ప్రాధాన్యత దక్కడం మొదలైంది. కాంగ్రెస్ అధిష్టానం పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలందరికీ తగిన గుర్తింపు ఇవ్వడం మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే జిల్లాస్థాయిలోని నామినేటెడ్ పోస్టుల భర్తీని స్పీడప్ చేసింది. ఇప్పటికే కొన్ని మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీలకు పాలక వర్గాలను నియమించిన కాంగ్రెస్ అధిష్టానం మరో నెల రోజుల్లోగా మిగతా అన్నిరకాల నామినేటెడ్ పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తోంది. దీని కారణంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నిన్నటి వరకు కొన సాగిన నిరాశ నిస్పృహలు తొలగిపోయి ప్రస్తుతం పండగ సంబరం నెలకొంటుంది. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక, ఇతర వ్యవహారాల కోసం ఏర్పాటు చేయబోతున్న ఇందిరమ్మ కమిటీలలో కూడా కాంగ్రెస్ పార్టీ కిందిస్థాయి కార్యకర్తలందరికీ చోటు దక్కబోతోందంటున్నారు.

ఇప్పటికే మొదలైన పదవుల నజరానాలు

నామినేటెడ్ పోస్టుల పంపకంలో భాగంగా మొట్టమొదట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అర్జుమన్ నియామకం జరిగింది. ఆయనను ఇటీవల గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం అర్జుమన్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వరిస్తుండగా మైనార్టీ వర్గాల నుంచి బలమైన నేతగా కొనసాగుతున్నాడు. దీనిని దృష్టిలో పెట్టుకున్న అధిష్టానం ఆయనకు జిల్లా స్థాయిలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. అలాగే పార్టీలో చాలా ఏళ్ల నుంచి సీనియర్‌లుగా కొనసాగుతూ ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావుకు ముఖ్య అనుచరులుగా ఉంటూ ఆయనకు అండగా నిలుస్తున్న మేడిపల్లి భీమ్‌రెడ్డికి నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి అలాగే హాదిలకు సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కేటాయించింది. వీరితో పాటు సీనియర్ నాయకులైన ఈటెల శ్రీనివాస్, పోతారెడ్డిలకు కూడా వైస్ చైర్మన్ పదవులను కట్టబెట్టింది. అలాగే గ్రామీణ స్థాయిలో పార్టీకి అండగా నిలుస్తున్న వారందరికీ ఈ రెండు మార్కెట్ కమిటీలలో డైరెక్టర్ పదవులను కేటాయించడంతో పాటు శ్రీదేవరకోట లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమటీ చైర్మన్‌గా కొండ శ్రీనివాస్‌తో పాటు మిగతా పాలకవర్గాన్ని కూడా నియమించారు. ఖానాపూర్, భైంసా, కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ పదవులను వారం రోజుల్లోగా భర్తీ చేయబోతున్నారు. అలాగే బాసర సరస్వతి దేవి ఆలయ పాలకవర్గాన్ని, చారిత్రక అడెల్లి మహాపోచమ్మ ఆలయ చైర్మన్, డైరెక్టర్ పదవులను కూడా కొద్ది రోజుల్లోనే ఖరారు చేయనున్నారు. ఇప్పటికే ఈ మార్కెట్ కమిటీలు, ఆలయాలకు సంబంధించిన పాలకవర్గాల పేర్లన్నీ సంబంధిత శాఖలకు సిఫారసు చేయబడ్డాయని ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. వారం రోజుల్లోగా ఆ శాఖల నుంచి ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందంటున్నారు.

ఇందిరమ్మ కమిటీలతో దిగువ స్థాయి కార్యకర్తలకు గుర్తింపు

ఆరు గ్యారంటీలలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి సంబంధించి గ్రామ, మున్సిపల్ వార్డుస్థాయిలో ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ కమిటీలలో ఇక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కీలకం కానున్నారు. ఈ కమిటీల ఏర్పాటు ప్రక్రియలో గ్రామస్థాయిలో సర్పంచ్‌తో పాటు ముగ్గురు అక్కడి సామాజిక కార్యకర్తలు అలాగే మున్సిపల్ వార్డు స్థాయిలో అక్కడి కౌన్సిలర్‌తో పాటు ముగ్గురు సామాజిక కార్యకర్తలను నియమించాలని గైడ్‌లైన్స్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఈ సామాజిక కార్యకర్తల పేరిట కమిటీ మెంబర్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చోటు దక్కబోతుందన్నది బహిరంగ రహస్యమే. మరో నాలుగేళ్ల పాటు ఈ కమిటీలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో కీలక పాత్ర పోషించనున్నాయి. మొత్తానికి పదేళ్ల నుంచి ఎలాంటి ప్రాధాన్యతకు నోచుకోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తున్న కారణంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత ఊపునిచ్చే అవకాశం ఉందంటున్నారు.

278 మంది ఉపాధ్యాయులకు
నియామక ఉత్తర్వులు



నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న అదనపు కలెక్టర్

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన 278 మంది ఉపాధ్యాయులకు మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించి నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కొత్త టీచర్లకు ఉత్తర్వులు అందించారు. డీఈవో రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అడిగినప్రతి ఒక్కరికీ వంద రోజుల పని కల్పిస్తాం



గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీవో దివ్యరెడ్డి

దిలావర్‌పూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : అడిగిన ప్రతీ ఒక్కరికి ఉపాధి హామీ పథకం కింద వంద రోజుల పని కల్పిస్తామని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో పూంద్రు దివ్యరెడ్డి అన్నారు. మంగళవారం మాడెగాంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను పనుల ప్రణాళికలను రూపొందించేందుకు నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద పని చేయాలనుకునే వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జాబ్ కార్డు లేనివారు సైతం జాబ్ కార్డు కోసం సైతం దర ఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక్కొక్కరికీ వంద రోజులకు సరిపడా పనులను గుర్తించి ప్రణాళికలు రూపొంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గోవర్ధన్, పంచాయతీ కార్యదర్శి సునీల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

హైకోర్టు స్టేతో నిలిచిపోయిన
మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

సారంగాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ప్రభుత్వం బీసీ అభ్యర్థికి కేటాయించగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా స్వర్ణ గ్రామానికి చెందిన అబ్దుల్‌హాదికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం ప్రమాణ స్వీకారానికి అధికారులు సన్నద్ధులు చేశారు. దీంతో మార్కెట్ చైర్మన్‌గా ఎంపికైన అబ్దుల్ హాది బీసీ అభ్యర్థి కాదు అని గత రెండు రోజుల క్రితం సదరు మండల నాయకులు హైకోర్టుకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం సాయంత్రం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారాన్ని నిలిపి వేయాలని స్టే ఇవ్వడంతో అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారాన్ని నిలిపివేశారు.

వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే



బాబాపూర్‌లో వరల్డ్ హ్యాండ్ వాషింగ్ డే నిర్వహిస్తున్న దృశ్యం

లక్ష్మణచాంద, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బాబాపూర్ గ్రామంలో వరల్డ్ విజన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వరల్డ్ హ్యాండ్‌వాషింగ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... పరిశుభ్రతకు సంబంధించిన ప్రాధాన్యతను తెలిపారు. పరిశుభ్రతను పాటిస్తే సగం వ్యాధులు నిర్మూలించ బడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ కోఆర్డినేటర్ కరుణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ధర్మేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పసుపుల భాగ్యవతి, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు ఉజ్వల, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు జరగాల్సిన ప్రజాగళం బహిరంగ సభ వాయిదా

దిలావర్‌పూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి వ్యతిరేకంగా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని పోచమ్మ దేవాలయం వద్ద బుధవారం నిర్వహించతలపెట్టిన ప్రజాగళం బహిరంగ సభ వాయిదా పడినట్లు ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక కమిటీ తెలిపింది. బహిరంగ సభ నిర్వహణకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక కమిటీ హైకోర్టుకు వెళ్లింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును బుధవారానికి (నేటికి) వాయిదా వేసింది. దీంతో నేడు వెలువడే హైకోర్టు తీర్పును అనుసరించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక కమిటీ తెలిపింది. ప్రస్తుతం ప్రజాగళం సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

ఘనంగా మాజీ రాష్ట్రపతి కలాం జయంతి



ఏపీజే కలాంకు నివాళులర్పిస్తున్న చైర్మన్



నివాళులర్పిస్తున్న కలాం వెల్ఫేర్ సొసైటీ

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే కలాం 93వ జయంతి వేడుకలు మంగళవారం కలాం ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ ఈద్గామ్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించింది. కలాం దేశానికి నిస్వార్థ సేవలందించారని కొనియాడారు. శాస్త్ర సాంకేతిక రంగానికి ఆయన విశేష సేవలందించారని ప్రస్తుతించారు. నిర్మల్‌లో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మొహమ్మద్ అజహరొద్దీన్, టీఎన్జీవో ప్రభాకర్, కౌన్సిలర్లు ఇమ్రానుల్లా, ముజాహిద్ అలీ, సయ్యద్ అబ్రార్, మతిన్, సహిద్, ముజాహిద్ చావుస్, అజీంబీన్ యాహియా, మొహమ్మద్ ఉస్మాన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

రక్షణ రంగంలో కలాం సేవలు చిరస్మరణీయం

భారత రక్షణ రంగంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే కలాం అందించిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. మంగళవారం కలాం 93వ జయంతి సందర్భంగా పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈశ్వర్ దేశానికి ప్రతిష్టిపెంచిన మహోన్నత వ్యక్తి కలాం అని కొనియాడారు. ఆయన అడుగుజాడలు నేటి యువతరానికి ఆదర్శనీయమన్నారు. కలాం విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కౌన్సిలర్లు, నాయకులు చిన్ను, తదితరులు పాల్గొన్నారు.

విజయ హైస్కూల్‌లో..



జిల్లా కేంద్రంలోని విజయ హైస్కూల్‌లో మంగళవారం మాజీ రాష్ట్రపతి స్వర్గీయ ఏపీజే కలాం 93వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ మంచిర్యాల నాగభూషణం కలాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కలాం ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. ప్రిన్సిపాల్ సామమోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విలీనసభలు జయప్రదం చేయండి

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ విలీన సభ ఈ నెల 20న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగనుందని రాష్ట్ర కార్యదర్శి కే. రాజన్న తెలిపారు. మంగళవారం విలీన సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. కార్మికులు ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో బలమైన కార్మిక సంఘంగా గుర్తింపు పొంది అనేక ఉద్యమాలు నిర్వహించినట్లు చెప్పారు. పలు రాష్ట్రాల్లో అసంఘిత రంగాల్లో పనిచేస్తున్న టీయూసీఐ నాయకత్వంలో పనిచేసే ఆసక్తితో ఉమ్మడి ప్రణాళిక ఆమోదించి విలీనానికి నిర్ణయించామని తెలిపారు. నాయకులు శ్యామరావు, రవి, రాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



అంగన్‌వాడీలో తనిఖీ చేస్తున్న ఎంపీవో

దిలావర్‌పూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాడెగాం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో గోవర్ధన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, పిల్లలకు రోజువారి ఆహారం అందజేత వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించాలని అంగన్‌వాడీ టీచర్‌కు సూచించారు. ఎంపీవో వెంట పంచాయతీ కార్యదర్శి సునీల్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హరిహర క్షేత్రంలో అన్నదానం



నిర్మల్ కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్‌లోని హరిహర క్షేత్రంలో మంగళవారం కుంటాల మండలం అందకూర్ గ్రామానికి చెందిన నర్సింగరావు తన సతీమణి సునంద మూడో వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద మొత్తంలో భక్తులు అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు.

మండల విద్యుత్ శాఖ ఏఈగా శంకర్



విద్యుత్ ఏఈలను సన్మానిస్తున్న సిబ్బంది

దిలావర్‌పూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : మండల విద్యుత్ శాఖ ఏఈగా శంకర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏఈగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ నిర్మల్‌కు బదిలీపై వెళ్లారు. కాగా నూతనంగా వచ్చిన ఏఈ శంకర్‌ను, బదిలీపై వెళ్తున్న ఏఈ శ్రీనివాస్‌లను విద్యుత్ శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్‌పెక్టర్లు, లైన్ మెన్లు, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య విద్యలో జిల్లా విద్యార్థికి సీటు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో స్థానిక ఇస్లాంపూర్‌కు చెందిన ఎండీ ఉజేర్‌అహ్మద్ సీటు సాధించారు. నీట్ 2024లో 544 మార్కులు సాధించాడు. ఉజేర్ తండ్రి ఎండీ అబ్దుల్ హై వెంగ్వాపేట్ ఉన్నత పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు.